విద్యార్థులకు ప్రతిభా పోటీలు

కాచిగూడ,అక్టోబర్ 25: నారాయణగూడలోని బాలానంద సంఘం 85వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నవంబర్ 10వ తేదీ నుంచి జంటనగరాల బాల బాలికలకు భరతనాట్యం, కూచిపూడి, కీర్తనలు, కర్ణాటక సంగీతం, దేశ భక్తి గీతాలు, లలిత సంగీతం, చిత్ర లేఖనంతో పాటు వివిధ అంశాల్లో ప్రతిభా పోటీలను నిర్వహించనున్నట్లు బాలానందం ట్రస్ట్ అధ్యక్షురాలు జె.వి.కామేశ్వరి తెలిపారు. శుక్రవారం బాలానందంలో ఆమె మాట్లాడుతూ.. నగరంలోని పాఠశాలలకు చెందిన నర్సరీ నుంచి 9వ తరగతి చదువుతున్న బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొనవచ్చునని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు 040-27561443, సంప్రదించవచ్చును. లేదా www.balanandam.co.in అనే వబ్‌సైట్‌లో వివరాలను తెలియజేయవచ్చని ఆమె తెలిపారు.

నేడు ఆంధ్రనాట్య.. నృత్య పోటీలు

తెలుగు యూనివర్సిటీ, అక్టోబర్ 25 : భారత కళా ప్రపూర్ణ పద్మశ్రీ డాక్టర్ నాటరాజ రామకృష్ణ పునరుద్ధారణ చేసిన ఆంధ్రనాట్యం అభివృద్ధిలో భాగంగా స్వర నర్తన అకాడమీ ఆధ్వర్యంలో ప్రముఖ నృత్య గురువు కళాకృష్ణ పర్యవేక్షణలో ఆంధ్రనాట్య సంప్రదాయంలో ఆంధ్రనాట్య సంగమం పేరుతో 70మంది విద్యార్థులకు అక్టోబర్ 26న శనివారం నాంపల్లిలోని తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో నృత్య పోటీలు నిర్వహిస్తుట్లు స్వరనర్తన అకాడమీ వ్యవస్థాపకులు నర్తకీ దెందులూరి పద్మామోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ సభ్యులు నవత, సునీల, స్రవంతి, సంధ్య, పవన్‌కుమార్, ధర్మ, కల్పన, మహతి, సాయినాథ్ తదితరులు పాల్గొంటారని వెల్లడించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్

గోల్నాక, అక్టోబర్ 25 : అంబర్ పేట డివిజన్‌కు చెందిన బి.నవీన్ కిడ్నీ సమస్యతో బాధ పడుతూ ఇటీవల ఓ ప్రైవేటు దవాఖానలో శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. ఆయనకు మాజీ మంత్రి హరీశ్‌రావు సిఫారసుతో సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి మంజూరైన రూ. 36వేల విలువగల చెక్కును శుక్రవారం గోల్నాక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్ బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

శాంతి భద్రతలకు సీసీ కెమెరాలు కీలకం

కాచిగూడ,అక్టోబర్ 25: శాంతి భద్రతలు, నేరాలను అదుపుచేయడంలో సీసీ కెమారాలు ఎంతాగానో దోహద పడుతాయని హిందూ శ్మశానవాటిక ప్రభంధక కమిటీ చైర్మన్ ఎస్.గోపాల్‌రావు అన్నారు. శుక్రవారం నింబోలిఅడ్డాలో ఆయన మాట్లాడుతూ.. ప్రభంధక కమిటీ ఆధ్వర్యంలో రూ.5 లక్షలను వెచ్చించి శ్మశానవాటికలో 20 సీసీ కెమారాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాజ్‌కుమార్‌విగ్, సాయిగిరిధర్, రాజేందర్‌పటేల్ గౌడ్, బి.కృష్ణాగౌడ్ పాల్గొన్నారు.

ప్రాణసంకటంగా ప్లాస్టిక్ గోదాములు

లలితాబాగ్ ప్రధాన రహదారిలో కొనసాగుతున్న స్క్రాప్ గోదాం

- ఇండ్ల మధ్యనే కొనసాగిస్తున్న వ్యాపారులు
- అగ్నిప్రమాదాలు జరిగిన సంఘటనలు అనేకం
- వచ్చే దీపాళి నేపథ్యంలో ప్రజల్లో ఆందోళన
- దూరప్రాంతాలకు తరలించాలంటున్న స్థానికులు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

చార్మినార్, అక్టోబర్ 25 : స్క్రాప్ సముదాయాలు స్థానికులకు ప్రమాదకరంగా మారాయి. ఓ వైపు దుర్గంధాలను వెదజల్లుతూ, స్థానికుల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావాలను చూపుతున్న స్క్రాప్ గోదాములను నివాసిత ప్రాంతాల్లో కొనసాగించడాన్ని నిషేదించాలని స్థానికులు అధికారులను వేడుకుంటున్నారు. ఎన్ని ఫిర్యాదులు చేసినా అధికారుల్లో మాత్రం చలనం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అలసత్వంతో స్థానికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోతున్నారు. పాతనగరం వివిధ ప్రాంతాల్లో అనధికారంగా కొనసాగుతున్న వ్యర్థాల గోదాములపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఇండ్ల మధ్యనే స్క్రాప్ గోదాంలు

ఇండ్ల మధ్యనే స్క్రాప్ గోదాంలు ఏర్పాటు చేసి వ్యాపారులు తమ ఇష్టానుసారంగా వ్యహరిస్తున్నారు. అయిన ప్పటికీ అధికారులు పట్టించుకున్న పాపాన పోవడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలతోపాటు కాగితాలు, ఇతర ముడి పదార్థాలను నిర్వహిస్తూ దోమలకు ఆవాస కేంద్రాలుగా మారుస్తున్నారు. దీంతో రాత్రి పగలు తేడాలేకుండా నిత్యం దోమలతో సాహవాసం చేస్తున్నారు. లలితాబాగ్ ప్రాంతంలోని పలువురు పదిహేను రోజులుగా జ్వరాల భారినపడి మంచాలకే పరిమితమయ్యారు. ఇది ఒక ప్రాంతానికి సంబంధించిన సమస్య కాదు పాతనగరంలోని రక్షాపురం, శివాజీనగర్, లలితాబాగ్, ఉప్పుగూడ, ఫలక్‌నుమా ప్రాంతాల్లో నిత్యకృత్యమవుతున్న వ్యవహారమే. అధికారులకు తెలిసినా నివారణకు మాత్రం అడ్డుకట్ట వేయలేక పోతున్నారు.

ప్రమాదాలకు నిలయం..

మరో వైపు వ్యర్థాల నిల్వలతో ప్రమాదాలు జరిగిన ఘటనలు స్థానికుల్లో భయాందోళనలను రేకెత్తిస్తున్నాయి. ప్లాస్టిక్ గోదాముల్లో అగ్ని ప్రమాదాలు సంభవించిన ఘటనలు అనేకం. గతంలో లలితాబాగ్, భయ్యలాల్‌నగర్, శాశివాజీనగర్ ప్రాంతాల్లో దిపావళి పటాకుల నిప్పురవ్వలు ప్లాస్టిక్ వ్యర్థాలపై పడి అగ్ని ప్రమదాలు చోటు చేసుకున్నాయి. దీంతో స్థానిక నివాసిత ప్రాంతాల్లోని ప్లాస్టిక్ గోదాముల్లో మంటలు చెలరేగి ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో దట్టమైన వాయు కాలుష్యంతో స్థానికులు, చిన్నారులు ఇబ్బందులకు గురైయ్యారు. అగ్నిపమాక సిబ్బంది తెల్లవార్లు మంటలను అదుపులోకి తీసుకురావడానికి తీవ్రంగా శ్రమించారు. జీహెచ్ఎంసీ అధికారులు ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకుని వ్యర్థాల గోదాములను నివాసిత ప్రాంతాల నుంచి తరలించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

అబిడ్స్, అక్టోబర్ 25 : రోడ్డు ప్రమాదాలు, వాటి నివారణపై అరోరా పీజీ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ పోలీసులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏసీపీ ఎన్. వెంకటేశ్వర్లు ఇన్స్టాగ్రామ్స్ రీల్ కోసం యువత స్పోర్ట్స్ బైక్‌లపై విన్యాసాలు చేస్తున్నారని, ఇది చాలా ప్రమాదకరమమన్నారు. ఎంతో మంది యువత బైక్ విన్యాసాలతో ప్రాణాలు పోగొట్టుకుంటారని పేర్కొన్నారు. వాహనాలను అతి వేగంగా నడిపి ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్ట రీత్యా నేరమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని చెప్పారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. బేగంబజార్ టీటీఐ ఇన్‌స్పెక్టర్ వి. రాంచందర్ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం 1700 మంది డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి టీటీఐ బేగంపేట నుంచి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రదోష చంద్ర పట్నాయక్, హెచ్ఓడీలు దీపికా, విజయశ్రీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అబిడ్స్‌లోని అరోరా కళాశాల విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ట్రాఫిక్ ట్రైనింగ్ ఏసీపీ ఎన్. వెంకటేశ్వర్లు

నవంబర్ 6న హౌసింగ్ సొసైటీ సర్వ సభ్య సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న గచ్చిబౌలి హౌసింగ్ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్

కాచిగూడ, అక్టోబర్ 25 : ప్రభుత్వ ఉద్యోగులకు దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం గచ్చిబౌలిలో హౌసింగ్ సోసైటీకి కేటాయించిన ఇండ్ల స్థలాల సమస్యను మంత్రివర్గ ఉప సంఘం ద్వారా చర్చించి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు భాగ్యనగర్ టీఎన్జీవోస్ గచ్చిబౌలి హౌసింగ్ అధ్యక్షుడు ఎం. సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షుడు ఎం.సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ.. ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ జగదీశ్వర్, ప్రధానకార్యదర్శి ముజీబ్ హుస్సేన్, సెక్రటరీ జనరల్ శ్రీనివాస్‌రావుతో కూడిన ప్రతినిధుల బృందంతో సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యోగుల సమస్యలు, భాగ్యనగర్ టీఎన్జీవోస్ గచ్చిబౌలి హౌసింగ్ విషయాలను చర్చించినట్లు పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలు, గచ్చిబౌలి హౌసింగ్ సమస్యను పరిష్కరిస్తానని సీఎం హామీ ఇచ్చినట్లు చెప్పారు. నవంబర్ 6వ తేదీన బాగ్ లింగంపల్లిలోని ఆర్టీసీ కల్యాణ మండపంలో హౌసింగ్ సోసైటీ సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.మల్లారెడ్డి, ఎ.శ్రీనివాస్, జి.రాజేశ్వర్‌రావు, ఎస్.ప్రభాకర్‌రెడ్డి, ఎం.శ్రీనివాస్‌రావు, పి.శ్రీధర్‌రెడ్డి, జె. అమరజ్యోతి, కేశియానాయక్, సంధ్య, నర్సింహ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసీ అందజేత

అంబర్‌పేటకు చెందిన ఖాజా అహ్మదుద్దీన్ అహ్మద్ అనారోగ్యానికి గురై నిమ్స్ దవాఖానలో చేరారు. అతనికి సంబంధించిన చికిత్స కోసం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను సంప్రదించారు. ఎమ్మెల్యే వెంటనే రూ. లక్ష సీఎం రీలీఫ్ ఫండ్ఎల్ఓసీని మంజూరు చేయించారు. దానికి సంబంధించిన పత్రాన్ని శుక్రవారం అతని కుటుంబ సభ్యుడికి అందజేశారు.

– అంబర్‌పేట, అక్టోబర్ 25

భారీ వాహనాలు రాకుండా చూడాలని వినతి

గోషామహల్ ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్ గౌడ్, ప్రియాగుప్తా

అబిడ్స్, అక్టోబర్ 25 : గోషామహల్ ప్రాంతంలోని నాలాపై భారీ వాహనాల రాకపోకలు జరుగుతుండడంతోనే నాలాపై కప్పు కుంగి పోతోందని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎం. ఆనందకుమార్‌గౌడ్ అన్నారు. గోషామహల్ ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మిని కలిసి ఆయన వినతి పత్రం సమర్పించారు. అ నంతరం మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో ఇరువైపులా హెవీ గ్యాడర్‌లను వేయించాలని కోరారు. ఇటీవల నాలా పై కప్పు కూలడంతో ప్రమాదం సంభవించిందని, అక్కడ ఎవరూ లేక పోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అన్నారు. గతంలో నాలా కుంగినప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వంలోని అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్ని శాఖల అధికారులతో సమీక్షించి మరమ్మతులు చేయించారని తెలిపారు. కూలిపోయిన నాలాపై కప్పు నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు ప్రియాగుప్తా, అహ్మద్, మనోహర్ గైక్వాడ్ తదితరులు పాల్గొన్నారు.

మూసీ బాధితులకు అండగా ఉంటాం

మూసీ సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని శుక్రవారం కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్‌లోని ధర్నాచౌక్ వద్ద తలపెట్టిన మహాధర్నాలో పాల్గొన్న కాచిగూడ కార్పొరేటర్ ఉమాయాదవ్, కార్యకర్తలు.

– కాచిగూడ, అక్టోబర్ 25

మూసీ ప్రాంత ప్రజలను రెచ్చగొట్టడం సిగ్గుచేటు

టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీసతీశ్

అబిడ్స్, అక్టోబర్ 25 : మూసీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి పాటుపడుతుంటే బీజేపీ నాయకులు మూసీ పరీవాహక ప్రాంతాల ప్రజలను రెచ్చగొట్టేలా ప్రయత్నించడం సిగ్గుచేటని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీసతీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రాభ్యున్నతికి పైసా తెచ్చే శక్తి లేని బీజేపీ నాయకులు విమర్శలు చేయడంలో మాత్రం ముందుంటారని ఎద్దేవా చేశారు. రైల్వే కోచ్, ఉక్కు కర్మాగారం వంటి వాటిని తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయించేందుకు రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు పాటు పడాలని హితవు పలికారు. ఆంధ్ర రాష్ట్రానికి నిధులు విడుదల చేసేందుకు కేంద్రం ప్రభుత్వం ముందుకు వచ్చినప్పుడు తెలంగాణ రాష్ట్రానికి కూడా నిధులు విడుదల చేయించేందుకు ఎందుకు పాటు పడటం లేదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభ్వుం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే ఇలాంటి కార్యకార్యక్రమాలకు ఒడిగడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వానికి సహకరించాలని ఆయన హితవు పలికారు.

నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు

కాచిగూడ ఏసీపీ వి.రఘు

కాచిగూడ, అక్టోబర్ 25: బాణాసంచా యజమానులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని కాచిగూడ డివిజన్ ఏసీపీ వి.రఘు హెచ్చరించారు. శుక్రవారం కాచిగూడ పీఎస్‌లో విలేకరులతో ఏసీపీ మాట్లాడుతూ దీపావళి పండుగను పురస్కరించుకుని కాచిగూడ, అంబర్‌పేట పోలీస్‌స్టేషన్‌ల పరిధిలోని బాణాసంచా షాపుల యజమానులు ఫైర్ సేఫ్టీ అనుమతులు, నియమ, నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. బాణాసంచా దుకాణం వద్ద కువలం రేకుల ఫెడ్డను మాత్రమే ఏర్పాటు చేసుకొని, సీఓ2,డ్రై కెమికల్ పౌడర్, అగ్రిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఇసుక బకెట్టు, డ్రమ్ములో నీరు ఉండాలి. టపాకాయల విక్రయానికి పోలీసులు, అగ్రిమాపక, విద్యుత్ శాఖల అధికారుల నుంచి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. బాణాసంచా షాపు నిబంధనలు పాటించని యజమానులపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు.

చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

మాజీ ఎంపీ వీహెచ్, సీపీఐ కార్యదర్శి రాజాకు వినతి పత్రాన్ని ఇస్తున్న బీసీ జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ

కాచిగూడ,అక్టోబర్ 25 : పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు, జనాభా గణనలో కులగణన చేపట్టాలని, ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ చూపాలని కోరుతూ జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో బృందంతో కలిసి శుక్రవారం ఢిల్లీలో మాజీ రాజ్య సభ సభ్యుడు వి.హనుమంతరావు, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజాను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గుజ్జ కృష్ణ మాట్లాడుతూ.. బీసీల బతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని, అందుకు బీసీలు సంఘటితమై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. క్రీమిలేయర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందగోపాల్, రాఘవేంద్ర, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

నిరుద్యోగాన్ని రూపుమాపాలని డీవైఎఫ్ఐ నిరసన

చార్మినార్, అక్టోబర్ 25 : దేశంలో నిరుద్యోగం పెరిగిపోతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేశ్ అన్నారు. శుక్రవారం ఆయన హైద్రాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫలక్‌నుమా రైల్వేస్టేషన్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిరుద్యోగాన్ని రూపుమాపాల్సిన కేంద్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుందన్నారు. రేల్వేశాఖలో ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగస్తులను తిరిగి కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించుకుంటూ నిరుద్యోగాన్ని మరింతగా పెంచుతున్నారని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా వివిధ జోన్‌లలో 25వేలకు పైగా రైల్వేలో ఉద్యోగుల కొరత ఉందని ఆయన తెలిపారు. వాటిని వెంటనే భర్తీచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ సౌత్ జిల్లా కార్యదర్శి కృష్ణనాయక్, స్థానిక నాయకులు శ్రీను, మహేశ్, మురారి, భరత్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్‌లో పారిశుధ్య పనులను చేపడుతున్నామని జీహెచ్ఎంసీ సర్కిల్ -12 ఏఎంఓహెచ్ డాక్టర్ ఎజాజ్ ఖాసీం అన్నారు. శుక్రవారం మల్లేపల్లిలో ఆయన పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు.

–మెహిదీపట్నం, అక్టోబర్ 25

గురుపంచక వందన పౌరాణిక పద్యనాటకోత్సవం

రవీంద్రభారతి, అక్టోబర్ 25: తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కల్పన కళా నికేతన ఆధ్వర్యంలో గురుపంచక వందన పౌరాణిక పద్యనాటకోత్సవం శుక్రవారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎం.కె. రాము సభా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, విశిష్ట అతిథిగా ఆధ్యాత్మిక వేత్త రిటైర్డ్ జడ్జి నాగమారతీశర్మ, బ్రహ్మశ్రీ భార్గవశర్మ, కర్ణాటి నాగభూషణం హాజరై జ్యోతి ప్రజ్వలనం చేసి పౌరాణిక పద్యనాటకోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం సంగీత దర్శకులు భా స్కర్‌రావు, మేకప్, ఆహార్యం పరమేశ్, మ ధుర వ్యాఖ్యాత ఎం. రమణాచారిలను ఘనంగా సత్కరించారు. కల్పన కళా నికేతన వ్యవస్థాపక అధ్యక్షుడు దొంతి జంగయ్యగౌడ్, గాయన రమాదేవి, ఎస్.మాన్‌సింగ్, భీంరావు తదితరులు పాల్గొన్నారు.

జోనల్ కమిషనర్ పర్యటన

గంగాబౌలి, అర్జున్‌దాస్ నగర్ తదితర ప్రాంతాలలో జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోన్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. జీహెచ్ఎంసీ 14-సర్కిల్ ఈఈ రాధిక, డీఈ సుధాకర్, ఏఈ తిరుమలరెడ్డి, గోషామహల్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ ఎం కృష్ణ, జేడీ నితిన్‌సింగ్ తదితరులు ఉన్నారు.

– అబిడ్స్, అక్టోబర్ 25

దొంగ రిమాండ్

కాచిగూడ, అక్టోబర్ 25 : దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ వివరాల ప్రకారం.. బాలాపూర్‌కు చెందిన యూసుఫ్ కుమారుడు మహ్మద్ ఇస్మాయిల్(35) ఆటోడ్రైవర్. ఇటీవల కాచిగూడ ప్రాంతంలో 4 తులాల బంగారు ఆభరణాలు దొంగలించాడు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై గండికోట సురేశ్‌కుమార్ ఆధ్వర్యంలో కాచిగూడ రైల్వేస్టేషన్ సమీపంలో వాహనాల తనిఖీలు చేస్తుండగా అనుమానం వచ్చి ఇస్మాయిల్‌ను ఆరాతీయగా చేసిన దొంగతనం ఒప్పుకున్నాడు. ఇస్మాయిల్ దగ్గర నుంచి బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకొని శుక్రవారం రిమాండ్‌కు తరలించారు

పరిమితికి మించి హారన్‌లను వినియోగిస్తే చర్యలు

ప్రత్యేక డ్రైవ్‌లో పాల్గొన్న ట్రాఫిక్ పోలీసులు

తెలుగు యూనివర్సిటీ, అక్టోబర్ 25 : పరిమితికి మించి సౌండ్ కలిగిన వాహనాలపై నాంపల్లి ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ టి. కిరణ్‌కుమార్ సారథ్యంలో ఎస్సై ఎం.మహేశ్ సిబ్బందితో కలిసి అసెంబ్లీ రోడ్డులో ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా సైరన్‌లు వాడుతున్న వారిపై నిఘా పెట్టి తనిఖీ చేశారు. అంబులెన్స్, ఫైర్ ఇంజన్, పోలీస్, మోటారు వాహనాల అధికారులు మినహా ఎయిర్ హారన్స్‌లను ఇతర వాహనదారులు వినియోగిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలను పాటించకుండా వాహనాలపై ఎయిర్‌హారన్ వినియోగిస్తున్న 15వాహనాలను గుర్తించిన పోలీసులు వారిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ కిరణ్‌కుమార్ తెలిపారు.

విజయలక్ష్మిని సన్మానిస్తున్న బండా ప్రకాశ్, చంద్రకుమార్, నిరంజన్, దయానంద్‌గుప్తా, పాండు తదితరులు

విజయలక్ష్మికి గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు

స్టెంట్ ప్రొఫెసర్ జి.విజయలక్ష్మికి మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డు-2024ను తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ బండా ప్రకాశ్, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్, తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, తెలంగాణ శాసనమండలి సభ్యుడు, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్‌గుప్తా, సుప్రీంకోర్టు న్యాయవాది డీఎల్ పాండు, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్ పాల్గొని విజయలక్ష్మికి అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది సుదర్శన్‌రెడ్డి, అచ్యుతాదేవి, ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల ఫీజులు చెల్లించాలని బీసీ భవన్ ముట్టడి

బీసీ సంక్షేమ భవన్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య, తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ

మెహిదీపట్నం, అక్టోబర్ 25 : రాష్ట్రంలో 16లక్షల మంది విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని, స్కాలర్‌షిప్‌లు రూ.5,500 నుంచి రూ.20 వేలకు పెంచాలంటూ శుక్రవారం తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులు మాసాబ్‌ట్యాంక్‌లోని బీసీ సంక్షేమ భవన్‌ను ముట్టడించారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సర్కారు 16 లక్షల మంది విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించాల్సి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించాలని, లేకపోతే రాహుల్‌గాంధీ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీల వెంకటేశ్, రాజేందర్, అనంతయ్య, సతీశ్, పవన్, ప్రభాకర్, భాస్కర్, రఘుపతి, రామ్‌దేవ్, నిఖిల్, రవికుమార్ యాదవ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

జోనల్ కమిషనర్‌కు సన్మానం

అనేక సంవత్సరాలుగా బస్తీలో నిలిచి పోయిన అభివృద్ధి పనులకు కావలసిన నిధులను మంజూరు చేయడంతో బస్తీవాసులు హర్షం వ్యక్తంచేశారు. జంగమ్మెట్ ప్రాంతంలోని డాక్టర్ అంబేద్కర్ నగర్‌లో కనీస మౌలిక సదుపాయాలు లేవని అనేక మార్లు